ఎన్నికలపై ఆత్మవిశ్వాసం కలిగించేందుకు ఫ్లాగ్‌మార్చ్

● జిల్లా అదనపు ఎస్పీ రాములునాయక్

ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న అదనపు ఎస్పీ రాములునాయక్

నీలగిరి, మార్చి19 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా ఆత్మవిశ్వాసం కలిగించేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ కవాతును లైన్‌వాడ, పాతబస్తీ చౌరస్తా, పీవీఎన్ టాకీస్, అక్కచెల్మ, పూలసెంటర్, యాదవ సంఘం, క్లాక్‌టవర్, ప్రకాశం బజార్ మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటుహక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భద్రత కల్పించేందుకు ఫ్లాగ్‌మార్చ్ చేపట్టామన్నారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్‌బీ డీఎస్పీ రమేశ్, సీఐలు సత్యనారాయణ, డానియల్, కరుణాకర్, ఎస్ఐలు నాగరాజు, శంకర్, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

● నోడల్ అధికారుల సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, మార్చి 19 : ఎన్నికల అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 85 ఏండ్లు దాటిన ఓటర్లు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం ఉందని, వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో తాసీల్దార్ హరిబాబు, ఎంఈఓ బాలాజీనాయక్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడ రమావత్ దస్రూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దస్రూనాయక్

కొండమల్లేపల్లి, మార్చి 19 : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినా ఇంత వరకు ఎన్నికల ముందు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చి మళ్లీ అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని పేర్కొన్నారు. నాయకులు మాత్రమే వెళ్లారు తప్ప బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ వెళ్లలేదని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు, ప్రజలు వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఏ హామీని నెరవేర్చలేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కనీసం 5 ఎకరాల వరకు కూడా రైతుబంధు ఇవ్వలేదని మండిపడ్డారు. జనవరి నుంచి ఆసరా పింఛన్లు పెంచుతామని చెప్పి ఇంతవరకు పెంచలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు కారకులవుతున్నారని తెలిపారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిక సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్, మాజీ సర్పంచులు గుండెబోయిన లింగం యాదవ్, రావుల సత్యనారాయణ, ముడావత్ పాండునాయక్, పెద్దిశెట్టి సత్యం, పరికుప్పల పాండు, తోటపల్లి శ్రీను, గోవిందునాయక్, రజనీకాంత్, బోడ గిరి, దాచేపల్లి నరేందర్, లక్ష్మయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

● మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, మార్చి 19 : ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఎంవీఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. మల్లు స్వరాజ్యం సమాజ మార్పు కోసం చివరి క్షణం వరకు అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. అనంతరం చౌటుప్పల్ మండలం చిన్నకొండూరుకు చెందిన బొక్కా వినోదకు మోకాలి చిప్ప మార్పిడి చికిత్స నిర్వహించారు. అంతకుముందు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సత్యవతి హాస్పిటల్ చైర్మన్ సూరేపల్లి సత్యనారాయణ, డాక్టర్లు మల్లు అరుణ్‌కుమార్, సూరేపల్లి రామ్‌మనోహర్, ట్రస్టు కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య, కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

FLAT FOR SALE

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించండి. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నూతన సమాచారానికి: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

మున్సిపల్ అధికారులకు రాజకీయ ఒత్తిళ్లు

ప్రధాన రహదారిపై ధ్వంసమైన మురుగు కాల్వపై పాత స్లాబ్‌నే మళ్లీ పేర్చిన ఇంటి యజమాని

నకిరేకల్, మార్చి 19 : నకిరేకల్ మున్సిపల్ అధికారులకు రాజకీయ ఒత్తిళ్లు తప్పడం లేదు. మురుగు కాల్వను ధ్వంసం చేసిన ఇంటి యజమానికి రెండుసార్లు నోటీసులు పంపినా ప్రయోజనం లేకుండా పోయింది. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్, మురుగు కాల్వల నిర్మాణ పనులు 18 నెలల క్రితం రూ.26 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టారు. స్థానిక పద్మానగర్ బైపాస్ నుంచి ఇనుపాముల జంక్షన్ వరకు దాదాపు 4.5 కిలోమీటర్ల మేర విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో ప్రధాన కూడలిలో రూ.35 లక్షలతో చేపట్టిన వాటర్ ఫౌంటెయిన్ నిర్మాణాన్ని ఇటీవల అధికారులు కూల్చివేశారు. రహదారి వెంట నిర్మించిన పెద్ద మురుగు కాల్వ తమ ఇంటికంటే ఎక్కువ ఎత్తులో ఉందని ఓ యజమాని ఆ కాల్వను ధ్వంసం చేశారని మున్సిపల్ అధికారులు రెండు సార్లు నోటీసులు జారీ చేశారు. అయినా ఆ యజమాని అధికారుల ఆదేశాలు బేఖాతరు చేసి కూల్చిన స్లాబ్ దిమ్మెను మురుగు కాల్వపై పేర్చారు. మురుగు కాల్వ నిర్మాణం పొడవు 3 ఫీట్ల 2 ఇంచులు, వెడల్పు 3 ఫీట్ల 2 ఇంచులు ఉండాలి. కానీ, ఆ యజమాని యథావిధిగా నిర్మాణం చేస్తామని చెప్పి కూల్చిన స్లాబ్ దిమ్మెలనే మళ్లీ పేర్చారు. ఈ విషయంపై రాజకీయ నాయకుల నుంచి మున్సిపల్ అధికారులకు ఒత్తిళ్లు వచ్చాయనే సమాచారం ఉంది. ఈ విషయంపై పట్టణంలోని వ్యాపారులు, ఇంటి యజమానులు కూడా ఒక ఫీటుకు మురుగు కాల్వను తగ్గిస్తామని బహిరంగానే చెబుతున్నారు. ఇలా జరిగితే దాదాపు 3 కిలో మీటర్ల మేర మురుగు కాల్వను తవ్వాల్సి ఉంది. దాదాపు రూ.10 లక్షల ప్రజాధనం వృథా కానుందని పలువురు పేర్కొంటున్నారు.

● నోటీసులు పంపినా ఫలితం శూన్యం

ఇష్టారీతిన వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం

ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. మురుగు కాల్వను ధ్వంసం చేసిన ఇంటి యజమానికి రెండుసార్లు నోటీసులు పంపించాం. అయినా వెనక్కి పంపించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం.

–బాలయ్య, మున్సిపల్ కమిషనర్

ధాన్యానికి మద్దతు ధర ఇప్పించి రైతులను ఆదుకోవాలి

● రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు

ఆర్డీఓకు వినతిపత్రం అందచేస్తున్న రైతు సంఘం నాయకులు

మిర్యాలగూడ, మార్చి 19 : రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇప్పించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. వరి కోతల ప్రారంభంలో క్వింటా సన్నరకం ధాన్యానికి మిల్లర్లు రూ.2,700 ఇచ్చి ఇప్పుడు సిండికేట్‌గా మారి కేవలం రూ.2,200 మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. ధాన్యాన్ని అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాసినప్పటికీ సరైన ధర రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అధికారులు చొరవ చూపి రైతులకు మద్దతు ధర అందించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పాల్వాయి రాంరెడ్డి, రవినాయక్, వెంకట్‌రెడ్డి, చౌగాని వెంకన్న పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

● అంగరంగ వైభవంగా సీతారాములోరి కల్యాణం

● హాజరైన త్రిదండి చినజీయర్ స్వామి

అలంకరణలో స్వామివారు

నల్లగొండ రూరల్, మార్చి 19 : మండలంలోని రాములబండలో సీతారామచంద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సీతారామచంద్రుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేడుకకు త్రిదండి చినజీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనాలు చేశారు. 200 ఏండ్ల నాటి వైభవాన్ని దోమలపల్లి వంశస్తులు కొనసాగించడం అభినందనీయమన్నారు. లోక కల్యాణార్థం ప్రతి ఏటా ఆనవాయితీగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం శుభపరిణామన్నారు. ఏండ్ల నాటి రథం శిథిలావస్థకు చేరడంతో నూతన రథాన్ని తయారు చేయించి పూర్వ వైభవం తీసుకొచ్చినందుకు ఆలయ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కల్యాణతంతును తిలకించేందుకు, చినజీయర్ స్వామి ప్రవచనాలు వినేందుకు చుట్టుపక్కల గ్రామాలతోపాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు దోమలపల్లి ప్రభాకర్‌రావు, విజయ్‌కుమార్, అమరేందర్‌రావు, యాజ్ఞికులు రఘుచార్యులు, వెంకటాచార్యులు పాల్గొన్నారు.

భవానీ శంకరస్వామి కల్యాణం

నల్లగొండ సిటీ : కనగల్ మండలంలోని రేగట్టెలో భవానీ శంకరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన కల్యాణానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పుష్పలతా వెంకటేశం, ఆలయ చైర్మన్ చంద్రమౌళి, కార్యదర్శి దొమ్మాటి అంజయ్య, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీరామమందిరంలో గోటి తలంబ్రాల పూజ

మిర్యాలగూడ టౌన్ : గోటి తలంబ్రాల పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ దంపతులు

మిర్యాలగూడ టౌన్, మార్చి19 : పట్టణంలో మెయిన్ బజార్‌లో గల శ్రీరామ మందిరంలో వచ్చే నవమి వేడుకల్లో భాగంగా గోటి తలంబ్రాల కోసం మంగళవారం ధాన్యం పూజ నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తిరునగరుభార్గవ్ దంపతులు హాజరయ్యారు. అలాగే పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు తల్లం అశోక్, గుంటూరు చంద్రశేఖర్, రంగా రవి కుమార్, సీహెచ్ లింగయ్య, వెంకటేశ్, మల్లయ్య, రామ్మూర్తి, జయునిరాజు, పుష్ప, లింగయ్య, తెడ్ల శోభ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి కల్యాణం..

మునుగోడు : మునుగోడు మండలంలోని కిష్టాపురంలో మంగళవారం రుక్మిణీసత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవిరెడ్డి నాగిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనువాస్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ నరేందర్, డీటీ నరేశ్, నాయకులు అంజయ్యగౌడ్, సైదులు, నర్సింహగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మునుకుంట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైదులు

సైదులుకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ అధినేత కేసీఆర్

నాంపల్లి మార్చి 19 : మండల కేంద్రానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదరి సైదులు మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో లేకపోయినా కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు.

రూ.9.50 లక్షల నగదు పట్టివేత

వాడపల్లి చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

నార్కట్‌పల్లి : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనఖీలను ముమ్మరం చేశారు. మంగళవారం తనిఖీల్లో వివిధ వ్యక్తుల నుంచి రూ.3,04,500, రూ.32,170 విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు.

గూడపూర్ వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు

మునుగోడు : లోకసభ ఎన్నికల నేపథ్యంలో మండలంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గూడపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని,పెద్దమొత్తంలో నగదు, ఆభరణాలుంటే తప్పనిసరిగా సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. అనంతరం చెక్‌పోస్టు వద్ద ఆర్టీసీ బస్సును తనిఖీ చేశారు.

వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఎలాంటి ఆధారాలు లేని రూ.9.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ రవి తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌లో నేపథ్యంలో వాడపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఏపీలోని నెల్లూరు పట్టణానికి చెందిన పెనక గోపీనాథ్‌రెడ్డి కారును తనిఖీ చేయగా నగదు లభించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పజెప్పినట్లు తెలిపారు.

ఆలయాన్ని కూల్చిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

● సీఐకి ఆలయ భక్తమండలి ఆధ్వర్యంలో వినతి

నకిరేకల్, మార్చి 19 : స్థానిక లక్ష్మీగణపతి దేవాలయాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ సీఐ రాజశేఖర్‌కు ఆలయ భక్త మండలి ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి ఆలయాన్ని కొంత మంది దుండగులు కూల్చివేశారని ఆరోపించారు. ఉదయం పూజ చేయనీయకుండా అమరేందర్‌డ్డి, అతని అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభిషేకం కోసం రవిశంకర్ అనే భక్తుడు నీటిని తీసుకొస్తుండగా ఆయనపై దాడిచేసి దుర్భాషలాడారని పేర్కొన్నారు. కూల్చిన ఆలయాన్ని యథావిధిగా నిర్మించాలని, దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నీటి కోసం పాట్లు

త్రిపురారం మండలంలోని కంపాసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కోమటిగూడెంలో నాలుగు రోజులుగా నీళ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. అంతంతమాత్రంగా పోస్తున్న పంట పొలాల్లోని బోర్ల వద్దకు వెళ్లి నీళ్తు తెచ్చుకుంటున్నారు. కిలో మీటర్ దూరం నుంచి నీళ్లు తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి నీళ్లు వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. –త్రిపురారం, మార్చి 19

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిడమనూరు, మార్చి 19 : మండల కేంద్రంలో విద్యుత్ తీగల కింద కింద ఉన్న చెట్ల తొలగింపు కోసం బుధవారం విద్యుత్ సరఫరాలో అంతారయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ వెంకటేశం తెలిపారు. మండల కేంద్రంతోపాటు ముప్పారం, గుంటిపల్లి, తుమ్మడం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

హాలియా : విద్యుత్ తీగలకు తగులుతున్న కంపచెట్లను కొట్టేందుకు బుధవారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈశ్వర్‌నగర్ నుంచి హాలియాకు వచ్చే 33 కేవీ పీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నటుల విద్యుత్ ఏఈ బాలూనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా టౌన్, ఈశ్వర్‌నగర్, అనుముల,ఇబ్రహీంపేట, మదారిగూడెం, హజారిగూడెం, పేరూరు, నాయుడుపాలెం, చల్మారెడ్డిగూడెం, కొట్టాల, వీర్లగడ్డ తండా, ఆంజనేయతండాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాల్సిందిగా కోరారు.

ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి మల్లు స్వరాజ్యం

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐలయ్య, మల్లేశ్

నిడమనూరు : మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ, మార్చి 19 : ప్రజా ఉద్యమాలకు మల్లు స్వరాజ్యం స్ఫూర్తిగా నిలిచారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశ్ అన్నారు. మంగళవారం మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మల్లు స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద, కార్మిక వర్గాల కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఆమె ఆశయ సాధన కోసం కార్యకర్తలు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు రవినాయక్, నాయకులు మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, మల్లారెడ్డి, వరలక్ష్మి, పరశురాములు, రామ్మూర్తి, వినోద్‌నాయక్, పాండు, సత్యనారాయణరావు, పద్మ, రాంరెడ్డి, బీబమ్మ, గోవర్ధని, వెంకన్న, వెంకటేశ్వర్లు, రామచంద్రు, అరుణ, మల్లయ్య, రామారావు పాల్గొన్నారు.

నిడమనూరు : మండల కేంద్రంలో మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కత్తి లింగారెడ్డి, కొండేటి శ్రీను, కోటేశ్, గురువయ్య, శేఖర్, నారాయణ, లింగయ్య, పుల్లయ్య, శివ, రాములు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : స్థానిక ఆదరణ అనాథాశ్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. అంతకుముందు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మేడి సుగుణమ్మ, ఆండాలు, రమాదేవి, కవిత, కృష్ణ, స్వామి, సత్యవతి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ పనుల వివరాలు అందజేయాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ, మార్చి 19 : జిల్లా వ్యాప్తంగా ఇంజినీరింగ్ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనుల వివరాలను అందజేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఏ పనులు చేయాలి, ఏ పనులు చేయకూడదనే విషయంపై ఆయన ఇంజినీర్లకు స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే మంజూరైన పనులు మినహాయిస్తే ఇతర పనులు చేయకూడదని ఆయన ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి తాసీల్దార్‌గా అనూరాధ

బాధ్యతలు స్వీకరిస్తున్న అనూరాధ

కొండమల్లేపల్లి, మార్చి 19 : కొండమల్లేపల్లి తాసీల్దార్‌గా అనూరాధ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని హెచ్ఎండీలో డిప్యూటీ ఎస్టేట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న అనూరాధ బదిలీపై ఇక్కడి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనూరాధకు ఆర్ఐ శ్యాంసందర్‌రెడ్డి, సర్వేయర్ స్వప్న, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

లోక్‌సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

మునుగోడు, మార్చి19 : లోక్‌సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు చేసే ప్రయత్నాలను కార్మికులు, కర్షికులు ఒక్కటై బీజేపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం